
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

**17 వ వసంతంలోకి**








శుక్రవారం 1 మార్చ్ 2024

## నిధుల ఉల్లంఘన జరుగలేదు..!

- ప్రజల చేతిలో పరాభవం తప్పదు.
- చిల్లర రాజకీయాలు మానుకోవాలి.
- అనవసర కేసులు వేయడం తగదు.
- జీ ఓ కాపీలను చదువుకొని మాట్లాడాలి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి

వివరాలు 2లో

## ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



వివరాలు 6లో



మంత్రి దామోదర రాజనర్సింహ తనయ వివాహానికి హాజరైన ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు

వివరాలు 6లో

## అక్రమాలకు.. నిలువుటద్దం..!





...లయం..!
...మేనేజర్..!
...యాలు
...

...చెరు స్థలంలో, యదేచ్ఛగా సాగుతుంటే ఆ ప్రాంతానికి ...లు చెందిన అధికారినీ వాటిని నిలువరించడం లేదు. ...చిన

వివరాలు 2లో

## స్వచ్ఛంద సేవలను అందిస్తూ... శాసన సభ్యునిగా



- డాక్టరేట్ పట్టాను పొంది రాజకీయాల్లోకి రావడం సంతోషం
- యువ ఎమ్మెల్యేగా గెలుపొందడం రాష్ట్రమే గర్వపడ్డది
- ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా విస్తృతంగా సేవలందించాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్
- రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మెదక్ మేజ న్యూస్ ప్రతినిధి ; సమస్యలకు. బాధ్యతలకు. చేయూతకు.నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్యేగా జవాబుదారీ గా పనిచేయాలని.రాజకీయ భవిష్యత్ ఉజ్వలమైన భవిష్యత్ గా ఎదగడమే కాకుండా సమాజంలో ఉన్నతమైన స్థానంతో పాటు మంచి పేరు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్ అన్నారు. బుధవారం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను రాజ్ భవన్ కు వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాని అందజేశారు.

వివరాలు 2లో

## ...వెట్టి వదుస్తున్న... కాలుష్యం..!

కిడ్నీ, బిపి, షుగర్‌తో ప్రజా సమస్య మరో పటాన్ చెరుగా... దిగ్వాల్



వివరాలు 2లో



# అక్రమాలకు.. నిలువుటద్దం..!




మొదటిపేజీ తరువాయి...

రోజు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అపాల్సిన అధికారులు కళ్ళు మున్కుంటున్నారు. జోనల్ మేనేజర్ అక్రమ నిర్మాణదారులకు వంత పాడడం సిగ్గుచేటు.! అసలు పరిశ్రమల ప్రాంతంలో అనుమతులు లేని నిర్మాణాలు సాగిస్తుంటే జోనల్ మేనేజర్ కళ్ళు మూసుకోవడం ఎంతవరకు సమంజసం..? ఈ జోనల్ అధికారిని మీదే పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి..నూతనంగా ఏర్పడ్డ తెలంగాణలో 10 సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి కుంభకోణాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తుంది..అయినా జంకు లేకుండా ఇష్టానుసారం జోనల్ మేనేజర్ అనుమతులు ఇవ్వడం సమంజసమా అంటూ స్థానిక ప్రజలు గగ్గోలు పెడుతున్నారు..! పరిశ్రమల్లో వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన ఒక అధికారినీ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం..? అంటూ స్థానిక ప్రజలు నెత్తీ, నోరు బాదుకుంటున్నారు..!! ఇకనైనా జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి ఈ అక్రమాలకు సూత్రధారి అయిన జోనల్ మేనేజర్ పై కఠినంగా వ్యవహరించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.!

## ప్రశ్నించిన వారికి ముడుపుల నజరానా..!

అయితే కొన్నాళ్లుగా ఈ అధికారినీ అధికార దర్పంలో విచ్చలవిడితనానికి పాల్పడుతుంది అన్న ఆరోపణలు ఉన్నాయి..!!ప్రభుత్వానికి రెవెన్యూపరంగా బలమైన ప్రాంతమైన రామచంద్రపురం ప్రాంతానికి చెందిన ఈ వ్యవస్థను ఈ అధికారినీ భ్రష్టు పట్టిస్తుంది అన్న ఆరోపణలు ఉన్నాయి..,!! అయితే ఓ కార్పొరేట్ సంస్థకు భారీ మొత్తంలో ముడుపులు తీసుకుని ఈమె కనుసన్నుల్లో ఈ వ్యవహారం జరుగుతుంది అన్న సందేహాలు ప్రజల్లో ఉన్నాయి..!! ఆ సంస్థ ప్రారంభోత్సవానికి సిద్ధమైనా, ప్రతి రోజు ఆ అధికారి ఆ సంస్థ ముందు నుండే ప్రయాణం సాగిస్తున్నా ఆమె కళ్ళల్లో ఈ నిర్మాణం పడలేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు..!

అయితే ఈ షాపింగ్ కాంప్లెక్స్ మర్మం ఏమిటో జిల్లా అధికారులు నిగ్గు తేల్చాసిన అవసరం ఎంతో ఉంది..!ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత జోనల్ మేనేజర్ పై తీవ్ర చర్యలు తీసుకొని అలాంటి అక్రమ నిర్మాణాలపై విచారణ జరపాలని కోరుకుంటున్నారు..!

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పరీక్షలు

## –ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గురువారం జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర తెలుగు,హిందీ , ఉర్దూ, సంస్కృతం ,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 5424 గాను 5189 విద్యార్థులు హాజరైనారు.ఒకేషనల్ విభాగంలో 534 గాను 515 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో రెండవ రోజు హాజరు శాతం 96% గా నమోదైంది. జిల్లాలో ఉన్న నర్సాపూర్ , కౌడిపల్లి లోని 5 పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు.

జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు రామాయంపేట, చిన్న శంకరంపేట్, చేగుంట లోని 7 పరీక్షా కేంద్రాలను.ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తూప్రాన్ లోని సెంటర్ లను పర్యవేక్షించారు. జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదనీ ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పట్టి పీడిస్తున్న కాలుష్యం..!

## కిడ్నీ, బిపి, షుగర్‌తో ప్రజా సమస్య మరో పటాన్ చెరుగా...దిగ్వాల్




జహీరాబాద్ మేజర్ న్యూస్ : సమాజంలో రోజు రోజుకు మాయమైపోతున్నడమ్మ మనిషి అన్న వారు, అమ్మ అని పిలిస్తే నేను ఉన్నానని జీవం పోసి కని పెంచిన తల్లి దండ్రులు, తన బిడ్డల ఆశలు అకలిగానే మిగిలి పోతున్నాయి. తల్లి దండ్రులు, కన్న బిడ్డల ప్రేమ చూడకుండానే కాలుష్యం కోరల్లో చిక్కి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ దూరం అవుతున్నారు. మానవత్వం ఉన్న మనుషుల మధ్య ఇలా జరుగుతుంటే... ఏమని వర్ణించాలో భూమండలం మీద ఉన్న జీవ ప్రాణిలో ఏ జీవికి ఆశలేదు కాని మానవులకు మాత్రం కోరికలు అనంతాలు, జీవనం అనేది ప్రతి ప్రాణికి అవసరం. అన్ని తెలిసిన మనుషులం మనం ప్రతి ప్రాణితో జీవనం లేకుండా చేసి, భూగర్భ జలాలు తాగి, కిడ్నీ, షుగర్, బిపి, కాలేయం, క్యాన్సర్, గుండె పోటు వంటి వ్యాధులతో కాలుష్యం కోరల్లో చిక్కి బ్రతుకు లు చిన్న బిన్నం అవుతూనే ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఏమి మారేను ఏమి మారేనురా ఈలోము, బ్రతులేందుకు హీనంగా ఉన్నాయిరా..! మనిషి బ్రతుకు దేరువుకోసం ఆహారం తీసుకుంటారు. ఆహారం కావాలంటే వ్యవసాయం ఉండాలి, వ్యవసాయం లేకుండా చేసి భూగర్భ జలాల్లో కెమికల్ కలుషితం కావడంతో పంట భూములు బీడు భూములుగా మారుతున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో పిరమిల్ ఫార్మ లిమిటెడ్ కెమికల్ పరిశ్రమ ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు గడిచింది. పరిశ్రమ ఏర్పడినప్పటి నుండి కెమికల్ భూగర్భంలో కలుషితం కావడంతో మానవ మనుగడకు కష్టంగా మారింది. ప్రపంచంలోనే మనవుని మనుగడకు ముఖ్యంగా గాలీ, నీరు, ఆహారం ఉండాలి. ఇవన్ని ఉండాలంటే వ్యవసాయం, వాతావరణంలో ఏలాంటి కలుషితం కాకూడదు. పంచభూతాల సాక్షిగా జీవ ప్రాణికోటికి ఇవన్ని అవసరం. పంచభూతాలు కలుషితం అయితే మానవ మనుగడకే కాకుండా జీవ ప్రాణులకు మనుగడకు కష్టంగా మారింది. ప్రాణాలను ద్రుష్టిలో పెట్టుకోవాలి .ప్రాణులకు కాటేస్తున్న కాలుష్యం భూగర్భంలో కెమికల్ కలుషితం కావడంతో వ్యవసాయంకు, తాగు నీరు, సాగుకు కొరత ఏర్పడుతుందని, ప్రభుత్వాలు, పరిశ్రమల శాఖ, పోలుష్యన్ కంట్రోల్ బోర్డు అధికారులు, వచ్చి నామ మాత్రంగా పిరమిల్ పరిశ్రమ వదిలే



వ్యర్థ జలాలతో కలుషితాలు పరిశీలించి మాముళ్ళు తీసుకొని అమాయక జనాల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని దిగ్వాల్ గ్రామస్తుడు గరుగుబాయి ఆశోక్ అన్నారు. ఇష్టం వచ్చినట్లు పాత ప్లాస్టేషన్ ఉన్న.. పరిశ్రమ లోపల మరో కొత్త ప్లాస్టేషన్ నిర్మాణాలు కొనసాగిస్తారని తమ ఆవేధన వ్యక్తం చేశారు. మరో పటాన్ చెరుగా... దిగ్వాల్ గ్రామం మారిందని, గత 30సంవత్సరాల నుండి నష్ట పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి పరిశ్రమ ను మూసి వేయాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

# తాళాలు వేసిన ఇండ్ల టార్గెట్

## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు 7.తులాల బంగారు నగల రికవరీ : తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో ఇటీవల తూప్రాన్ లో నీ చిల్డ్రన్స్ హై స్కూలు టీచర్ ఇంట్లో పట్టపగలు తాళం వేసిన ఇంట్లో చొరబడి బంగారు నగలను నగదును ఎత్తుకెళ్లిన అంతర్రాష్ట్ర దొంగను పట్టుకొని గురువారం అరెస్టు చేసి అతని వద్ద నుండి ఏడున్నర తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలోని చాంద్రాయణ గుట్ట కు చెందన సయ్యద్ హమీద్ ( 47) అనే పాత నేరస్థుడు గత వారం రోజుల క్రితం ఉమారాణి అనే మహిళ టీచరు కు చెందిన తాళం వేసిన ఇంట్లో తరబడి 10 తులాల బంగారు నగలు పదివేల నగదును దోచుకెళ్లాడు. అనుమానంతో హమీద్ను పట్టుకొని విచారించగా దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకున్నట్లు డిఎస్పి తెలిపారు. హమీద్ పైన ఇదివరకు మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ తదితర రాష్ట్రాలలోని పలు ప్రాంతాలలో 84 దొంగతనం కేసులు నమోదయ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. 1996 నుండి ఈ వ్యక్తి తాళాలు వేసి ఉన్న ఇండ్లనే లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు చేయడం కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. వివిధ చోరీ కేసుల్లో ఇప్పటివరకు ఇతను 10 శాలరీ జైలు శిక్షను అనుభవించాడని డిఎస్పీ వివరించారు. విలేకరుల సమావేశంలో తూప్రాన్ సీఐ కృష్ణ ఎస్సై శివానందం పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

బెజ్జంకిసూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాశీ లింగేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరవ్వగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ ఆలయ మిగులు పనులు,అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొద్దుతిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతులు మద్దతు ధర పొందేందుకై ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల,జడ్పీటీసీ కనగండ్ల కవిత,ప్యాక్స్ చైర్మన్ తన్నీరు శరత్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పులి కృష్ణ,సీఈఓ వాసు,ప్యాక్స్ డైరెక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీదేవి భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారంలోని శ్రీదేవి శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి17 వ బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి.ఉదయం అయిదు గంటలకు మంగళవాయిద్యాలు 11 గంటల కు అభిషేకం, సాయంత్రం ఏడు గంటలకు విశ్వక్షేన పూజ,గరుడబేరి,ద్వజారోహణం వైభవం గా జరిగాయి.అనంతరం గోపి మహేష్ అగర్వాల్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,అలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# విజయ సంకల్ప యాత్రకు తరలిన పేట బిజెపి శ్రేణులు

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ లో నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రకు పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో గురువారం ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు నాయకులు సభకు తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కూడా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.. మోడీ నేతృత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లోనే నెంబర్ వన్ గా గుర్తింపు పొందుతుంది అన్నారు.. మూడోసారి కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేందుకు బిజెపి నీ గెలిపించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ అనిల్ సంగమేశ్వర్ బుగుడాల కృష్ణ.. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు...



## పుస్తె మట్టలు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాఘవేంద్ర రెడ్డి



కొల్చారం, సూర్య మెజర్ న్యూస్, మండల కేంద్రమైన కొల్చారం లో శ్రీ సాదుల సత్యమ్మ సాయిలు కుమార్తె సహస్రకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం బిజెపి శాఖ భూత్ అధ్యక్షులు తమ్మలి సంతోష్ , మండల ఉపాధ్యక్షుడు రాజుగారి కృష్ణ, బిజెపి నాయకులు తమ్మలి నవీన్ కుమార్ పుస్తె మట్టేలు అందజేశారు.

# పంట పొలాలను పరిశీలించిన ఏ ఓ మల్లేశం

మిరుదొడ్డి ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి బోనాల మల్లేశనీ గురువారం రోజున వరి పంట పొలాలను పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉండడం వలన రైతులు చేయవలసిన యాజమాన్య పద్ధతులను అవలంబించాలని తెలిపారు. పిలక దశలో ఉన్న వరి పైరుకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గూలికలు 10 కిలోలు లేదా కార్తప్ హైడ్రోక్లోరైడ్ 4 జీ గుళికలు 8 కిలోలు చల్లుకోవాలని సూచించారు.చిరు పుట్ట దశలో పురుగు ఉదృతి గమనించినట్లయితే కర్తప్ హైడ్రోక్లోరైడ్ 50% ఎస్పీ 2 గ్రానీలు/ఒక లీటర్ లేదా క్లోరంట్రా నిలిప్రోల్ 0.3 ఎమ్ఎల్ లేదా ఐసో సైక్లో సిరం 0.6 ఎమ్ఎల్ ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు. వరిలో గంధక ప్రభావం వలన వేర్లు కుళ్ళి వాసన రావడం జరుగుతుందని అన్నారు. నివారణకు హెక్సా కొనాజోల్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందులను వాడుకావాలని తెలిపారు.



# విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ

బెజ్జంకి సూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ కాశీ లింగేశ్వర స్వామి స్థిర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తో కలిసి గురువారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వారికి అలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి,దేవుని చిత్ర పటాలను అందజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల,బీఆర్ఎస్ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెళ్లికూతురుకు పుస్తె మట్టెలు అందజేసిన మ్యాలక కనకయ్య ముదిరాజ్

మర్కుక్ : మండల కేంద్రానికి చెందిన అన్నల్ దాస్ సురేష్, మమత ల కూతురు పూజ వివాహానికి గురువారం పుస్తె మట్టెలు అందజేసిన మర్కుక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని,సంపాదనలో కొంత నిరుపేదలకు సహాయం అందిస్తే సంతోషంగా ఉంటుందని అందులో భాగంగ ఒక నిరుపేద యువతి వివాహానికి నా వంతు సహాయంగా పుస్తే మట్టెలు అందజేయడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగడం జరుగుతుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మాజీసర్పంచ్ అచ్చంగారి భాస్కర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్,సతీష్ గౌడ్,ప్రవీణ్, భాస్కర్, క్రాంతి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# సమయపాలన పాటించని ఐకెపి సిబ్బంది



రాయపోల్, మేజర్ న్యూస్ :మండల కేంద్రం రాయపోల్ మహిళా సమైక్య భవన సిబ్బంది సమయపాలన పాటించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం 10 గంటలకు రావాల్సిన ఐకేపీ సిబ్బంది. దాదాపు 12 దాటిన కార్యాలయానికి రాకపోవడంతో మహిళ సంఘ సభ్యులు వివిధ అవసరాల నిమిత్తం వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మధ్యాహ్నం కావస్తున్న ఐకెపి కార్యాలయ తాళాలు మాత్రం తీయలేదు. సమయపాలన పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ ఎంపీటీసీ మాదవి. కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పై విమర్శలు మానుకోవాలని

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి



తోగుట/దుబ్బాక మేజర్ న్యూస్: తొగుట మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాట్లాడుతూ బుదవారం రోజున టిఆర్ఎస్ నాయకులు తిమ్మాపూర్ ఎంపీటీసీ మాదవి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పైన చేసిన విమర్శలను ఖండించారు, స్పెషల్ డెవలప్మెంట్ నిధులు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మొత్తం 1190 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేసిందని. వాటిని జిల్లా ఇన్చార్జి మంత్రులకు అప్పగించి ఆయా నియోజకవర్గాల్లో అవసరమైన పనులకు కేటాయించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా కల్పించిందని. జీవో ప్రకారమే దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండలాలకు అవసరమైన మేర జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులలో ప్రభుత్వం జీవోలో నిర్దేశించిన మేరకు పాఠశాలలు కళాశాలలలో మౌలిక వసతులు తాగునీటికి,ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులకు నిధులు కేటాయించడం జరిగిందని, ఎక్కడ కూడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని. దీనిపై ఎంపీటీసీ అవగాహన పెంచుకొని. పూర్తిస్థాయిలో జీవో కాపీలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గం లో ఈ 10 సంవత్సరాల నుంచి అభివృద్ధి పనుల కోసం ఏనాడూ నిధులను అడగని. ఆనాటి ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఇలా ఆయన పార్టీ నాయకులతో అనవసరమైన కేసులు వేయించడం విమర్శలు చేయించడం మానుకోవాలని. చేతనైతే ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనుల కోసం నిధులను తీసుకొచ్చి గ్రామాలలో మౌలిక వసతులు పెంపొందించాలని సూచించారు, ఇప్పుడు రానున్న కాలంలో కూడా దుబ్బాక నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం మా నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి అహర్నిశలు కష్టపడతారని ఈ క్రమంలో ప్రభుత్వ కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తారని. మా పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా మా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో కచ్చితంగా పాల్గొంటారని ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కోసం ప్రతి చోట పాల్గొంటామని ఈ సందర్భంగా తెలియజేశారు, తిమ్మాపూర్ ఎంపీటీసీ గ్రామం పక్కన ఉన్న చింతమడక మాచాపూర్ సీతారాం పల్లి గ్రామాలకు ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రోజు పక్కనే ఉన్న మా దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదని హైకోర్టులో కేసు వేసి ఉంటే మేము కూడా సపోర్ట్ చేసేవాళ్ళమని. అవేవీ పట్టించుకోకుండా ఈనాడు హరీష్ రావు కొత్త ప్రభాకర్ రెడ్డి వారి ఉనికి కోసం పనికిరాని పసలేని కేసులు వేసి తాము పబ్లిసిటీ పొందాలని అనుకుంటున్నారని. ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని. లేనిపక్షంలో దుబ్బాక నియోజకవర్గం ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్ మాజీ సర్పంచులు బుర్ర నర్సింహులు కొంగర నరసింహులు జిల్లా నాయకులు ఏన్నం భూపాల్ రెడ్డి, శీనాకర్ రెడ్డి మండల సిసిఎల్ అధ్యక్షులు లింగాల కృష్ణ ఐ ఎన్ టి యు సి నియోజకపర్గ అధ్యక్షులు బాలమల్లు పబ్బతి మల్లారెడ్డి కాసర్ల నర్సింలు కొండల్ రెడ్డి అంజిరెడ్డి మల్లేశం ఉప్పలయ్య గౌరుల యాదయ్య కనికి స్వామి నరసింహారెడ్డి విష్ణు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గురువారం రోజున సిద్దిపేట జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి వినతి పత్రం సమర్పించడం జరిగింది. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంలో అన్ని విషయాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని రాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లా చార్మినార్ జోన్లో మెదక్ సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం వల్ల ఉద్యోగులు ప్రమోషన్లలో గాని మిగతా విషయాలలో గాని నష్టపోయారని అన్నారు.317 మీద ఉపసంఘం లో సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని చెప్పారు . మంత్రి సానుకూలంగా స్పందించడంతో టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ దీని ద్వారా నిరుద్యోగులకు కూడా మంచి అవకాశం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ అతి సమీపంలో ఉన్న సిద్ధిపేట జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం ఏరకంగా సహేతుకం కాదని అలాగే మల్టిజోన్లో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఉద్యోగులు వెళ్లాల్సి రావడం జరిగిందని చార్మినార్ జోన్ లో కలపడం ద్వారా ఉద్యోగులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ కలుగుతుందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కూడా కోరడం జరిగిందని తెలియజేశారు.

# ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ రామకృష్ణ

● మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం. ● రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ● రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. ● రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దు. ● త్రిబుల్ రైడింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పయాణికులకు, ప్రజలకు చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సి ఐ రామ కృష్ణ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.

వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ లో స్వరపరిపాలన దినోత్సవంను గురువారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఆచార్యులుగా మారి చిన్న తరగతి విద్యార్థులకు పాటలు బోధించారు. ఆచార్యులుగా మారడం ఎంతో సంతోషం కలిగించింది అని విద్యార్థులు తన అనుభవ కథనంలో తెలియజేశారు. ఇందులో కొత్త శ్రీమణి ప్రిన్సిపల్ గా, అక్షిత్ డి ఈ ఓ గా, నందకిషోర్ ఎం ఈ ఓ గా, దివ్య అకాడమిక్ ఇంచార్జీ గా, హిమశ్రీ ప్రీ ప్రైమరీ ఇంచార్జి గా, శివాజీ, వరుణ్ తేజ్, విగ్నేష్ లు పి ఈ టి లుగా వ్యవహరించారు, అంతేకాకుండా , మనీష్ , యోగి,వరుణ్ తేజ్ ,శ్రీజ ,లికిత, అఖిల్ లు ఆచార్యులుగా వ్యవహరించారు. పిల్లలలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధాని సభ్యులు బొంతపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఆచార్యులు మోతుకు నరేష్ కుమార్ గారు , ఆచార్యుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లిలో ఇంటింటా నేషనల్ హెల్త్ సర్వే పర్యటన

## – పర్యవేక్షించిన ఎంపీటీసీల పోరం ఉపాధ్యక్షులు కోనే శేఖర్ కురుమ

కోహెడ సూర్య మేజర్ న్యూస్ :కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో తేదీ 28/ 02/ 24 రోజు నుండి నేషనల్ హెల్త్ ఫ్యామిలీ హెల్త్ సర్వే పర్యటనను నఫహస్ సర్వే బృందం శ్రీనివాస్ నేతృత్వంలో గ్రామంలో ఆశా కార్యకర్తలతో కలిసి సర్వే కొనసాగిస్తున్నారు.రెండవ రోజు సర్వేలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటి యజమాని వివరాలు స్వీకరిస్తూ ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఎంపిటిసి కోనే శేఖర్ పాల్గొని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలో సర్వే చేస్తున్న బృందానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని సూచించారు.గ్రామాల్లో వ్యాపిస్తున్న వివిధ ఆరోగ్య సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయుటకు ఈ సర్వే దోహదపడుతుందని తెలియజేశారు.సర్వే నివేదిక ప్రకారం కొద్దిరోజుల తర్వాత మరో నేషనల్ హెల్త్ సర్వే గ్రామాల్లో పర్యటించి గ్రామంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతున్న అనారోగ్య సమస్యలు వివరాలు సేకరిస్తారని తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో నేషనల్ హెల్త్ సర్వే బృందం టీం సభ్యులు గ్రామ పెద్దలు చిగురు కొమురయ్య,ద్యాగల శేఖర్,ఆశా కార్యకర్తలు స్వప్న,మమత ,లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్,ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ గ్రామంలో ఏదైనా అంటరానితనం కుల వివక్ష హోటలలో రెండు గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశం లో ఆటంకాలు ఉన్న సమస్యలు ఉన్న మా దృష్టికి తేవాలన్నారు. గ్రామంలో పౌరులకు ఏదైనా వివక్ష లాంటి సమస్యలు ఎదురైన సంబంధిత అధికారులకు తెలియజేస్తూ చట్టపరమైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జయపాల్ రెడ్డి,మాజీ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ ఎంపీటీసీబాల్ రెడ్డి,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,కార్యదర్శివెంకట నరసింహారెడ్డి,అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్అసిస్టెంట్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామయంపేటలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట ప్రెస్ అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం కుమార్తె వైష్ణవి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్ మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో గురువారం రామయంపేట పట్టణంలోని దుర్గమ్మ బస్తి, దుర్గమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని రామంపేట ఎస్సై రంజిత్ చేతుల మీదుగా ప్రారంభించారు. బిపి, షుగర్ తో పాటు ఇతర జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన బసన్నపల్లి మల్లేశంను, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య బృందాన్ని





ఆయన అభినందించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి మల్లారెడ్డి హాస్పిటల్ హైదరాబాదులో ఉచితంగా చేయిస్తామని హాస్పిటల్ ప్రతినిధి మహమూద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ రమ్య, సిబ్బంది నాగప్ప, సారిక, రేఖ, పార్వతి, ఎస్సై లింగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ దేవుని జయరాజు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు డి.జి శ్రీనివాసశర్మ, ప్రముఖ సంఘ సేవకులు గట్టు ప్రశాంత్, కొడపర్తి నిరంజన్, పల్లె రాజు, జలగడుగుల నరేష్, దేవుని యాదేశ్, పోచమ్మల ప్రశాంత్ (పండు), చల్మెద శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

## తూప్రాన్ సిఐ కృష్ణ



తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని గురువారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు పట్టణంలోని నాలుగు సెంటర్లలో పరీక్ష కేంద్రాలను తూప్రాన్ సిఐ పరిశీలించారు, గురువారం నలంద కళాశాలలో పరీక్షా కేంద్రాలను తూప్రాన్ సిఐ పరిశీలించారు, వీరితోపాటు నలంద జూనియర్ డిగ్రీ పీజీ కళాశాల కస్పాండెంట్ పి .వి. రమణ, ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు

# నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెల బహుకరణ

నిజాంపేట మేజర్ న్యూస్, : మండల పరిధిలోని నగరం గ్రామ తండాకు చెందిన గుగులోతు లాలురాజీ, ల కుమార్తె సోనా వివాహానికి ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో గురువారం పుస్తె మట్టేలను అందించారు ఈ సందర్భంగా





ఎంఎస్ఎస్ఓ నాయకులు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని ఆయనకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

అనంతరం నగరం గ్రామ తండా కి చెందిన డాక్టర్ మోహన్ నాయక్ గూగుల్ లాలు కుమార్తె వివాహానికి హాజరై వధువు పుస్తె మట్టెలను అందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ గేమ్సింగ్, భాస్కర్ నాయక్,బాల్య,బాబు,సుభాష్,మంగ్య,లక్ష్మా గౌడ్, సురేష్, బాబు,దేవేందర్, రవి, నాజం, కిషన్,అనిల్ తదిలు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవలను అందిస్తూ...
# శాసన సభ్యునిగా పట్టాభిషేకం

- డాక్టరేట్ పట్టాను పొంది రాజకీయాల్లోకి రావడం సంతోషం
- యువ ఎమ్మెల్యేగా గెలుపొందడం రాష్ట్రమే గర్వపడ్డది
- ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా విస్తృతంగా సేవలందించాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్
- రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సుందరరాజన్ మాట్లాడుతూ డాక్టరేట్ పట్టాను పొందడమే కాకుండా డాక్టరేట్ వృత్తిని వదిలేసి ప్రజలకు సేవలందించేందుకు తీసుకున్న రాజకీయ నిర్ణయం శుభసూచకం అని అన్నారు. అంతే కాకుండా తక్కువ సమయంలోనే ప్రజల్లోకి ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు చేసిన కృషి అంతా ఇంతా కాదని అన్నారు. మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలే మీ నియోజక వర్గ ప్రజల మనసులను దోచుకుందని అన్నారు. యువ ఎమ్మెల్యేగా నీవు గెలుపొందడం చాలా సంతోషకరంగా ఉందని, మీ ఉజ్వలమైన భవిష్యత్ కు నావంతు సహాయసాకారాలు అందిస్తానని గవర్నర్ తెలిపారు. రాజకీయ భవిష్యత్ కల్గిన నీకు... ప్రజల అభిమానంతో నిండూనూరేళ్ళు ఆరోగ్యంగా ఉండేందుకు ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని అన్నారు. అంతే కాకుండా ఎం.ఎస్.ఎస్.ఓ. స్వచ్ఛంద సంస్థ ద్వారా మరింతగా సేవలందించాలని ఆమె కోరారు.

# ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

## జిల్లా కలేక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి సమావేశమందిరంలో గురువారం ధరణి,భూ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓ లు ,తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలేక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి,భూ సమస్యల కోసం మార్చి 1 నుండి 9 వరకు స్పెషల్ డ్రైవ్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ సంబంధిత దరఖాస్తులకు మోక్షం లభించనుంది. జిల్లా లోని మండలాల్లో మూడు బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో భూ సమస్యల సమస్యల పరిష్కారానికి కృషి.భూ సమస్యలకు పరిష్కారానికి ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాలను వివరిస్తూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ధరణి సమస్యలపై స్పెషల్ డ్రైవ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని జిల్లాలో ఉన్న దరఖాస్తులను మండల కార్యాలయాలకు పంపించడం జరుగుతుందని, రెవెన్యూ శాఖ ద్వారా మండల గ్రామస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మార్చి 01 నుండి 9 వరకు సెలవు రోజుల మినహా మిగతా రోజుల్లో భూ సమస్యల పరిష్కారానికి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని, అధికారులకు సహకరించి వారి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. గతంలో ఉన్న ధరణి అధికారాలు ప్రతి దరఖాస్తు కలెక్టర్ ద్వారా పరిష్కరించే విధంగా ఉండేవని, ఆర్డీఓ, ఎంఆర్ఓ స్థాయిలో ఉండేవి కావని ధరణిలో ప్రభుత్వం కొత్త నిబంధనలు సవరించడం జరిగిందని చెప్పారు. దీని ప్రకారం కొన్ని అధికారాలు రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి, కొన్ని అధికారాలు తహశీల్దార్ పరిధిలో పరిష్కారం అయ్యే విధంగా కొత్త నిబంధనలు వచ్చాయని చెప్పారు. తహశీల్దార్ స్థాయిలో ఉన్న అధికారాలను వివరిస్తూ పట్టాదారు చనిపోతే వారసులకు బదలాయించే అధికారాలు, పట్టాదారు పేరు సరి చేయడం ఆధార్ నెంబర్, , పురుషులు పేరు తప్పులు మార్పు చేయడం అసైన్డ్ డేటా, డిజిటల్ సిగ్నేచర్, పాస్ బుక్ లో ఫోటో సరి చేయడం , తండ్రి పేరు భర్త పేరు తప్పులు దిద్దుట అన్ని అధికారాలు ఇప్పటినుంచి తహశీల్దార్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు నాలుగు రకాల అధికారులను జిల్లా స్థాయి నుండి తహశీల్దార్ కు బదలాయించినట్లు వివరించారు. కొత్తగా వచ్చిన సర్కులర్ ప్రకారం పాస్ బుక్ లేకుండా నాన్ అగ్రికల్చర్ కన్వర్షన్ క్రింద మార్చుటకు దరఖాస్తులు ఇంతకుముందు జిల్లా కలెక్టర్ స్థాయిలో ఉండేవని ఇప్పుడు ఆర్డీవో స్థాయికి మార్పులు చేశారని చెప్పారు. ప్రజావాణి రిలేటెడ్ ల్యాండ్ సమస్యలపై ఆర్డిఓ కి అధికారాలు ఉన్నాయని అలాగే ఎవరైనా ప్రవాస భారతీయులు పాస్ బుక్ కావాలంటే గతంలో వారి పాస్పోర్ట్ ఆధారంగా మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే కొత్తగా పాస్ బుక్ వచ్చేదని, అదేవిధంగా ఏదైనా కంపెనీ గాని ఇన్స్టిట్యూషన్ గాని పాస్ బుక్ రావాలంటే ఆ అధికారం కూడా కలదనిచెప్పారు . కోర్టు కేసులు సంబంధించి విషయాలపై భూమి ఇరువురి మధ్య తగాదాలు కోర్ట్ ఆర్డర్ ప్రకారం బ్లాక్ లిస్టులో పెట్టే అధికారాలు ఆర్డిఓకే కలవని చెప్పారు.టీఎం 33 అప్లికేషన్స్- 5 లక్షల విలువ ఉన్న భూముల వరకు ఆర్డీవో స్థాయిలో అధికారాలు ఉంటాయని ఐదు లక్షల నుంచి 50 లక్షల వరకు కలెక్టర్ పరిశీలన చేయవలసి ఉంటుందని అన్నారు.జిల్లాలో ఉన్న దరఖాస్తులన్నీ రెవిన్యూ స్థాయిలో మూడు బృందాలుగా ఏర్పడి కేటగిరి వారీగా విభజించి ఎంక్వైరీ, రికార్డుల పరిశీలన చేసి వాళ్ల స్థాయిలో పరిష్కరించే విధంగా ఉంటే వెంటనే పరిష్కరిస్తారని వారి స్థాయిలో లేని వాటిని కలెక్టర్ ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తారని చెప్పారు.ఈ ధరణి సమస్యల పరిష్కారానికి మూడు బృందాలలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ స్థాయిలో ఈ బృందాలు 03 బృందాలు పనిచేస్తారని అన్నారు.సర్వేయర్, గిర్దావర్ పేరా, లీగల్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రెటరీ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, వీళ్ళందరూ ఈ బృందాలతో ఉంటారని చెప్పారు. జిల్లాలో ఉన్న ప్రజలందరూ వారి భూ సమస్యల పరిష్కారానికి సువర్ణ అవకాశంగా భావించి అధికారులకు సహకరించి వారి భూ సమస్యలను సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మాధురి , డి ఆర్ ఓ పద్మజా రాణి జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు , తహసీల్దార్లు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ తనయ వివాహానికి హాజరైన ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తనయ త్రిషమ్మ వివాహం హైదరాబాద్ లోని జె.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహానికి గురువారం రేగోడు మండలం నుండి వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, జడ్పిటిసి యాదగిరి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, ఎంపీటీసీ నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, నాయకులు మాజీ ఎంపీటీసీలు అనిత రామా గౌడ్, మన్నే నరేందర్, మాజీ సర్పంచ్ మన్నే విజయభాస్కర్, తుల్జా రామ్ గౌడ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, ప్రదీప్ పాటిల్, శ్రీధర్ గుప్తా, చిద్రే కృష్ణ, గొల్ల భాస్కర్, ఖాజీ హామీదొద్దీన్, మిస్బావో ధ్దిన్, ఫాజిల్, అంజిరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పిర్యా నాయక్,రామ గౌడ్, సాగర్ రెడ్డి, రాచప్ప, బిషప్ తదితరులు పాల్గొన్నారు .

# ట్రాఫిక్ కష్టాలు..

## వాహనదారులకు తిప్పలు..!

### నివారణ చర్యలు తీసుకోవడంలో తాత్సర్యానికి కారణం ఏమిటి..? గుమ గుమల మత్తులో అధికారులు..?

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జాతీయ రహదారిపై రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలకు నివారణగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం ఎక్కడికక్కడ సెటిల్మెంట్లకు దారులు వెతుకుతున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి..? లింగంపల్లి చౌరస్తా నుండి ఇస్నాపూర్ చౌరస్తా వరకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో వాహనాలు వెళ్లాలంటే వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం ఇక్కడ ఉంది. అయితే దీన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం లింగంపల్లి నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ కు పూనుకుంది. అయితే ఇక్కడ ముఖ్యంగా ముత్తంగి సమీపంలోని బాహ్య వలయ రహదారి ఉండడంతో ఇక్కడ ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఇక్కడ అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇక్కడ ట్రాఫిక్ సమస్యను పరిగణలోకి తీసుకున్న ఉన్నతాధికారులు,ట్రాఫిక్ అధికారులు నివారణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉండేలా చూసుకోవడానికి రింగ్ రోడ్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులకు అక్కడ విధులు నిర్వహిస్తున్నారు . అయితే రింగ్ రోడ్డు సమీపంలో పదుల సంఖ్యలో హె?టల్లు ఉండడంతో వాన దారులు రోడ్డుకు అనుకుని వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు. ఈ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు చలానాలు విధించినా వాహనదారులు రోడ్డుపైనే వాహనాలను నిలిపి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ట్రాఫిక్ అంతరాయానికి కారణం అవుతున్నారు. అయితే ఇక్కడ ప్రథమంగా చేయాల్సింది తక్షణ చర్యల్లో భాగంగా హె?టల్ యాజమాన్యాలకు ఖచ్చితమైన నిబంధనలు నిర్దేశించి ఆ నిబంధనలను ఇక్కడ నిర్వహింపబడుతున్న హె?టల్ యాజమాన్యాలు కచ్చితంగా పాటించాల్సిందిగా దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు అభిప్రాయపడుతున్నారు. ముత్తంగి రింగ్ రోడ్డు సమీపంలో ట్రాఫిక్ అంతరాయానికి అక్కడ నిర్వహింపబడుతున్న హె?టల్ యాజమాన్యాలదే పూర్తి బాధ్యత కనుక పోలీసుల సహకారంతో హె?టల్ యాజమాన్యాలు ట్రాఫిక్ చిక్కుల నివారణలో భాగం అయితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పేలా లేవు..!

### హెటల్ యాజమాన్యాలపై మమకారం ఎందుకు..?

ఈ జాతీయ రహదారి గుండా రోజు ఎందరో వీఐపీలు, మంత్రులు, జిల్లా స్థాయి అధికారులు నిత్యం ఈ రహదారి గుండానే ప్రయాణం సాగిస్తున్నారు. ముత్తంగి రింగ్ రోడ్డు సమీపంలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల వాహనదారులు పడుతున్న కష్టాలకు అధికారులు నివారణ చర్యలు తీసుకోవడంలో తాత్సర్యానికి కారణం ఏంటో అర్థం కాదు..? అయితే ఇక్కడ ట్రాఫిక్ అంతరాయానికి ముఖ్యంగా ఇక్కడ వెలిసిన హె?టల్స్ కారణం అని అందరికీ తెలిసినా ఆ హె?టల్ యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక మర్మమేమిటో ఎవరికీ అర్థం కాదు..! హె?టల్ యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుకు అనుకొని వాహనాలు నిలిపితే సంబంధిత హె?టల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా స్థాయి అధికారులు నోటీసులు ఇచ్చి కఠినంగా వ్యవహరిస్తే ముత్తంగి రింగ్ రోడ్డు ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు తీరే అవకాశాలు ఉన్నాయి. అయితే ట్రాఫిక్ అధికారులు హె?టల్ యాజమాన్యాల ముడుపులకు తలొగ్గి వ్యవహరిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నాయి..? రోడ్డు విస్తరణలో భాగంగా కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలకు చెక్కు పెట్టే అవకాశం ఉంటుంది. ! లేదు అంటూ గుమగుమల మత్తులకు అధికారులు తలొగ్గితే రోడ్డు విస్తరణ పూర్తయినా వాహనదారులకు, సామాన్య ప్రజలకు ముత్తంగి రింగ్ రోడ్డు ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలు తప్పవేమో వేచి చూడాలి..

# మార్చ్ నెల నుండి ఉచిత విద్యుత్.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; గృహజ్యోతి పథకం మరియు మహాలక్ష్మి పథకాలను ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , ఆర్థికశాఖ, ఇంధన శాఖ, పౌరసరఫరాల శాఖ మరియు ఉప ముఖ్యమంత్రి .భట్టి విక్రమార్క మరియు ఇతర మంత్రుల సమక్షంలో హైదరాబాద్ లో ప్రారంభించారు.ప్రజాపాలన కార్యక్రమంలో నమోదు చేసుకున్న అర్హులైన గృహ విద్యుత్ వినియోగదారులకి మార్చ్ నెల నుండి 200యూనిట్ల వరకు ఉచిత బిల్లు జారీ చేయబడుతుందని తెలిపినారు. ప్రజాపాలన కార్యక్రమంలో నమోదు చేసుకోగా మిగిలిపోయిన వినియోగదారులు ఎవరైనా ఉంటే, తమ అప్లికేషన్స్ కు తెల్ల రేషన్ కార్డు , ఆధార్ కార్డు మరియు ఎలక్ట్రిసిటీ బిల్ ను జత చేసి ఎంపీ ఓ /మున్సిపల్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకొని రశీదును పొందగలరని

### తూప్రాన్ పెద్ద చెరువులో పడి మహిళ మనస్థాపంతో ఆత్మహత్య,

తూప్రాన్ మేజర్డ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో ఇంట్లో కొడుకుతో గొడవపడ్డ మహిళ మనస్థాపంతో తూప్రాన్ లోని పెద్ద చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గజ్జల గౌరమ్మ 50 అనే మహిళ బుధవారం తన కొడుకు యాదగిరి తో గొడవ పడింది. మనస్తాపం చెందిన గౌరమ్మ చెరువు నీటిలో మునిగి గల్లంతయింది. కుటుంబ సభ్యులు వెతకగా గురువారం చెరువు నీటిలో ఆమె మృతదేహం తేలింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.

# ఎల్వీ ప్రసాద్ వ్యవస్థాపకులకు 'వరల్డ్ ఐకాన్ 21' అవార్డు

## - ఈ గుర్తింపునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీయుడు డాక్టర్ జీఎన్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 29, 2024: ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావుకు 'వరల్డ్ ఐకాన్స్ 21' అవార్డు వరించింది. ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీజేవో) ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన పది మంది నేత్ర వైద్య నివుణులలో ఒకరిగా గుర్తించింది. ఇండోనేషియాలోని బాలిలో జరిగిన 39వ ఆసియా పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీఏవో) సమావేశంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు, ప్రపంచంలో 23 మంది అత్యంత ప్రభావవంతమైన నేత్ర వైద్య నివుణులకు 'వరల్డ్ ఐకాన్స్ 21' అవార్డుతో సత్కరించారు. 21వ శతాబ్దంలో నేత్ర సంరక్షణలో ఆయన అసాధారణమైన కృాషికి ఈ సమూహంలో టాప్ 10లో నిలిచారు. ఇది ఆసియా పసిఫిక్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఏపీజేవో) ప్రారంభ అవార్డు. ఈ గుర్తింవునకు ఎంపికైన మొదటి, ఏకైక భారతీయుడు డాక్టర్ రావు. డాక్టర్ రావు ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఏపీబీ)కి మాజీ చైర్‌గా ఉండేవారు. ఈ పాత్రలో ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్వో)తో పాటు గ్లోబల్ విజన్ 2020 ది రైట్ టు సైట్‌కి నాయకత్వం వహించారు. అకాడమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనల్స్ (ఏవోఐ) మాజీ అధ్యక్షులు. ఇది నేత్ర వైద్యంలో 80 మంది ప్రముఖ విద్యావేత్తల సమూహం.'ఆఫ్తాల్మాలజీ హాల్ ఆఫ్





ఫేమ్' లోకి ప్రవేశించడంతో సహా కెరీర్‌లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక గౌరవాలు అందుకున్నారు.

**ఎల్ వీ పీ ఈ ఐ గురించి ..** ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 1987లో స్థాపించబడింది. అంధత్వ నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం, సమగ్ర కంటి ఆరోగ్య సౌకర్యం. ఇన్‌స్టిట్యూట్ కార్యకలాపాలకు సంబంధించిన పది విభాగాలను కలిగి ఉంది. అవి క్లినికల్ సర్వీసెస్,ఎడ్యుకేషన్, రీసెర్చ్, విజన్ రిహాబిలిటేషన్, రూరల్ అండ్ కమ్యూనిటీ ఐ, ఆరోగ్యం, ఐ బ్యాంకింగ్, అడ్వకేసీ, పాలసీ ప్లానింగ్,కెపాసిటీ బిల్డింగ్, ఇన్నోవేషన్, ప్రోడక్ట్ డెవలప్‌మెంట్. ఎల్వీపీఈఐ ఐ కేర్ నెట్‌వర్క్ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,ఒడిశా, కర్ణాటకలో 290 కేంద్రాలను కలిగి ఉంది. సమాజంలోని అన్ని వర్గాలకు సమానమైన, నాణ్యమైన కంటి సంరక్షణను అందించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ సంస్థ ఐదు 'ఐ హెల్త్ పిరమిడ్' మోడల్.. గ్రామాల నుంచి నగరం వరకు అన్ని ప్రాంతాలను కవర్ చేస్తుంది. అందరికీ నాణ్యత, సమగ్రమైన – నివారణ, నివారణ, వునరావాసం – కంటి సంరక్షణను అందిస్తుంది. ఇది 36.89మిలియన్ల (3 కోట్ల 68 లక్షల మందికి) పైగా సేవలందించింది. ఇందులో 50 శాతానికి పైగా ఉచితంగా చేసింది. అవసరమైన సంరక్షణ అందిస్తుంది.

# వేసవిలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా చూడండి

## డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నగరంలో వచ్చే వేసవి కాలంలో ఎక్కడ కూడా మంచినీటి సమస్య లేకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ఎద్దడిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సమస్యలను పరిష్కరిస్తూ, సమన్వయం చేస్తూ, తగిన విధంగా అధికారులు పని చేయాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 28, 30వ డివిజన్ పరిధిలో రూ. 10లక్షల వ్యయంతో హెచ్ఎండబ్ల్యూఎస్, మెగా ఓఆర్ఆర్ ఫేస్ –2 వారు నూతనంగా చెప్పాడుతున్న పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పైప్ లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గత కొద్ది రోజులుగా 28, 30 వ డివిజన్ లో ప్రజలకు మంజీరా నీటి సమస్య మెయిన్ లైన్ జామ్ అవడం వల్ల నూతనంగా పైప్ లైన్ పనులు చేపడుతున్నారు. దీనివల్ల ప్రజలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ లైన్ మెన్ లు సమరసింహారెడ్డి, మేకల బాలకృాష్ణ, మునిసిపల్ ఇంజనీర్ రవి, కాంట్రాక్టర్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిబద్ధత.. క్రమశిక్షణ అవసరం.. కార్పొరేటర్ శ్రీనివాసరావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే నిబద్ధత క్రమశిక్షణ ఎంతో అవసరమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో ప్రభుత్వ పాఠశాలలో శ్రీ అల్లూరి సీతారామరాజు గారి జ్ఞాపకార్థం క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 92 మందికి ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, పెన్నులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్ కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల జీవితానికి మూలస్తంభం లాంటిదని పట్టుదల క్రమశిక్షణ అలవర్చుకొని శ్రద్ధగా చదువుకొని పదవ తరగతిలో మంచి ఉన్నత స్థాయిలో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రులకు పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. మంచి మార్కులతో విజయాలను అందుకోవాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# అమీర్ పేట మెట్రో స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఆస్టర్ ప్రైమ్ ప్రైమ్ హాస్పిటల్

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ అమీర్ పేట వారు హైదరాబాద్ మెట్రో రైలుతో కలిసి అమీర్ పేట్ మెట్రో స్టేషన్ లో ఉన్న ఆస్టర్ క్లినిక్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఈ రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రీజనల్ సీఈఓ కేటి దేవానంద్ హాస్టల్ డి ఎం హెల్త్ కేర్ వారితో కలిసి మురళీ వరదరాజన్, చీఫ్ స్ట్రేటజీ ఆఫీసర్, ఎల్ అండ్ టి మెట్రో రైల్ వారు ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మందికి పైగా దాతలు పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ కేటీ దేవానంద్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలలో కల్లా మిన్నదని రక్తాన్ని దానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. ఎందరో రోగులు సరైన సమయంలో రక్తం అందక మరణిస్తుంటారని అలాంటి వారిని కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలని ఆయన పిలువునిచ్చారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఇలాంటి మంచి కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తూ ఉంటుందని అందుకు సహకరించిన రక్తదాతలు అందరికీ ఆయన కృాతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మురళీ వరదరాజన్, చీఫ్ స్ట్రేటజీ ఆఫీసర్, ఎల్ అండ్ టి మెట్రో రైల్ వారు మాట్లాడుతూ హైదరాబాద్ మెట్రో రైలు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని తద్వారా సమాజానికి తన వంతు సహాయాన్ని అందించడంలో ముందంజలో ఉందని అన్నారు. ఈ కోవలోనే నేడు ఈ రక్తదాన శిబిరాన్ని అమీర్పేట్ స్టేషన్లో ఏర్పాటు చేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని




మంచి కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో దేవానంద్ కెటి రీజనల్ సీఈవో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఆస్టర్ డిఎం హెల్త్ కేర్ మురళీ వరదరాజన్ చీఫ్ స్ట్రేటజీ ఆఫీసర్ ఎల్ అండ్ టి మెట్రో రైల్ వారితోపాటు ఆస్టర్ వాలంటీర్లకు చెందిన బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులు అమీర్పేట్ మెట్రో స్టేషన్ కు చెందిన సిబ్బంది ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ సి. హెచ్. భద్ర రెడ్డికి వైద్య విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు గాను ఇండియన్ ఎచివర్స్ అవార్డు ప్రదానం



సోమాజిగూడ /మేజర్ న్యూస్: మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ మరియు మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ సి. హెచ్. భద్ర రెడ్డి కి ఇండియన్ ఎచివర్స్ అవార్డు లభించడం చాలా ఆనందకరం గా ఉందని అయన ఆనందం వ్యక్తం చేశారు. వైద్య మరియు విద్య రంగంలో తను అందించిన అశేషమైన సేవలకు తనకు అవార్డు లభించిందనీ అయన తెలిపారు . మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ మల్లారెడ్డి హెల్త్ సిటీ ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్యనందిస్తూ అదేవిధంగా ఎంతోమందికి వైద్య సహకారాలు అందిస్తూ ఎనలేని సేవలు చేస్తూన్నట్లు తెలిపారు . ఈనెల 28న ఇంటర్ ఆక్టివ్ ఫోరం ఆన్ ఇండియన్ ఎకానమీ ద్వారా న్యూఢిల్లీలోని హయత్ రెజెన్సీ లో జరిగిన కార్యక్రమంలో యూనియన్ మినిస్టర్ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ నితిన్ గడ్కారీ గారి చేతుల మీదుగా అవార్డుని అందుకున్నట్లు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు లను తనతో పాటు సినీ, క్రీడా రంగాలకు సంబం ధించిన ప్రముఖులకు అదేవిధంగా సామాజిక సేవ చేస్తున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ్ ఖన్నా, పద్మభూషణ్ అవార్డు గ్రహీత సత్పాల్ సింగ్ లాంటి కొంతమంది ప్రముఖులు అవార్డును అందుకోవడం జరిగిందనీ వెల్లడించారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST AT: HAYATHANGAR**
O.S. NO.103 of2024
Between:
Thatagiri Ramanamma, W/o Late Thatigiri Anjaiah, Aged about 62 years, Occ: Housewife, 2. Thatagiri Haribabu S/o Late T. Anjaiah, Aged about 32 years, Occ: Business, 3. Thatagiri Koteshwara Rao, S/o Late T. Anjaiah, Aged about 30 years, Occ: Business, 4. T. Aruna D/o LateT. Anjaiah,Aged about 28 years, Occ: House Wife, All are R/o H.No. 3-9-405/H/4, Street No. 1, Chinthalakunta, K.V Ranga Reddy , Telangana -500074, ….Plaintiff No. 1 to 4
AND
1.The Tahsildar, Abdullapurmet, R.R dist
2. All Concerned …..Defendants
NOTICE TO DEFENDANT NO.2
It is hereby informed to the Defendant No.2 that, Plaintiff has filed the suit for deceleration of Plaintiffs as the legal heirs of the late Sri Thatigiri Anjaiah S/o T. Venkateswarlu against Defendant No.1 and 2 on the file of Addl Junior Civil Judge , Ranga Reddy district, at Hayathnagar to declare Plaintiffs as the legal heirs of the Deceased Sri Thatigiri Anjaiah S/o T. Venkateswarlu with respect to suit scheduled property .
SCHEDULE OF PROPERTY
All that part and parcel of the open land Late Thatigiri Anjaiah s/o T. Venkateshwarlu was absolute owner and peace full possession of the open land plot no. 5. Admeasuring and area of 111 sq. Yards out of 222 Sq. Yards or its equivalent to 92.81 Sq. Mtrs out of 185.61 Sq.Mtrs in Sy. No.400,401 and 402 situated at Torrur Village previously Hayathangar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy Dis, under Torrur Gram Panchayath under Registration Sub District Vanasthalipuram and bounded by:NORTH,: Plotted Area, South:25 ft Wide Road, East :Plot No. 4, West : Plot No. 6.
The Hon'ble had directed to file paper publication in Suryaa daily newspapers. If any Defendant No.2 or any persons in the above matter are hereby informed that, they would appear in the court at 10.30 A.M on 05/03/2024 in the above court either through counsel or party-in-person, otherwise the Hon'ble court will decide the case on merits.
(BY ORDER OF THE COURT)
**P.BOSU BABU, DASAM VENKATA RAO, P.SHIVA KUMAR, K.PRANANK,**
Advocates, Office : Plot No.16, High Court Colony, anasthalipuram,Hyderabad, Mobile No.9948151860

# నిధుల ఉల్లంఘన జరుగలేదు..!

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి

- ప్రజల చేతిలో పరాభవం తప్పదు.
- చిల్లర రాజకీయాలు మానుకోవాలి.
- అనవసర కేసులు వేయడం తగదు.
- జీ ఓ కాపీలను చదువుకొని మాట్లాడాలి



తోగుట / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్. : ఓటమిని జీర్ణించుకోలేక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అనవసరం రాద్ధంతాలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కనీ స్వామి అన్నారు.గురువారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ నాయకులు తిమ్మాపూర్ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పైన చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. స్పెషల్ డెవలప్మెంట్ నిధులు రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున మొత్తం 1190 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల నిమిత్తం విడుదల చేసిందని వాటిని జిల్లా ఇన్చార్జిమంతులకు అప్పగించి ఆయా నియోజకవర్గాల్లో అవసరమైన పనులకు కేటాయించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో ద్వారా కల్పించిందని అన్నారు.జీవో ప్రకారమే దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండలాలకు అవసరమైన మేర జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ నిధులను మంజూరు చేశారని తెలిపారు. నిధులలో ప్రభుత్వం జీవోలో నిర్దేశించిన మేరకు పాఠశాలలు కళాశాలలలో మౌలిక వసతులు మరియు తాగునీటికి,ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు .ఎక్కడ కూడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని ముందు ఎంపీటీసీ అవగాహన పెంచుకొని పూర్తిస్థాయిలో జీవో కాపీలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. దుబ్బాక నియోజకవర్గం లో ఈ 10 సంవత్సరాల నుంచి అభివృద్ధి పనుల కోసం ఏనాడూ నిధులను అడగని ఆనాటి ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్యే ఇలా ఆయన పార్టీ నాయకులతో అనవసరమైన కేసులు వేయించడం విమర్శలు చేయించడం మానుకోవాలని సూచించారు చేతనైతే ప్రభుత్వం నుంచి అభివృద్ధి పనుల కోసం నిధులను తీసుకొచ్చి గ్రామాలలో మౌలిక వసతులు పెంపొందించాలని సూచించారు, రానున్న కాలంలో కూడా దుబ్బాక నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం చెరుకు శ్రీనివాస్ రెడ్డి అహర్నిశలు కష్టపడతారని ఈ క్రమంలో ప్రభుత్వ కార్యక్రమాలలో ముందుండి నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వనీ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల్లో కచ్చితంగా పాల్గొంటారని ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కోసం ప్రతి చోట పాల్గొంటామని తెలియజేశారు, తిమ్మాపూర్ ఎంపీటీసీ గ్రామం పక్కన ఉన్న చింతమడక మాచాపూర్ సీతారాం పల్లి గ్రామాలకు ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రోజు పక్కనే ఉన్న దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదని హైకోర్టులో కేసు వేసి ఉంటే కూడా సపోర్ట్ చేసేవాళ్ళమని కానీ అవేవీ పట్టించుకోకుండా హరీష్ రావు మరియు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రాపకం కోసం పనికిరాని పసలేని కేసులు వేసి తాము పబ్లిసిటీ పొందాలని అనుకుంటున్నారని ఎద్దేవ చేశారు.చిల్లర రాజకీయాలు మానుకోవాలని లేనిపక్షంలో దుబ్బాక నియోజకవర్గం ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్ మాజీ సర్పంచులు బుర్ర నర్సింహులు కొంగర నరసింహులు మరియు జిల్లా నాయకులు ఏన్నం భూపాల్ రెడ్డి, శీనాకర్ రెడ్డి మండల సిసిఎల్ అధ్యక్షులు లింగాల కృష్ణ ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బాలమల్లు పబ్బతి మల్లారెడ్డి కాసర్ల నర్సింలు కొండల్ రెడ్డి అంజిరెడ్డి మల్లేశం ఉప్పలయ్య గౌరుల యాదయ్య కనికి స్వామి నరసింహారెడ్డి విష్ణు యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



రాయపోల్ , మేజర్ న్యూస్: దౌల్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి,దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తమకు కనీస మర్యాద పాటించలేదని వైస్ చైర్మన్, డైరెక్టర్లు గొడవ పెట్టడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకవర్గాన్ని ఉద్దేశపూర్వకంగానే కించపరుస్తూ ఓ రాజకీయ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని ప్రారంభోత్సవ సమాచారం చైర్మన్ పాలకవర్గ సభ్యులకు తెలుపలేదు కాని ప్రజా ప్రతినిధులకు తెలిపారని మండిపడ్డారు. ప్రారంభ సమయంలో ముందు ఉండాల్సిన వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ ను ఉద్దేశ్యపూర్వకంగానే పక్కకు ఉంచారని గొడవ జరిగింది చైర్మెన్ వెంకట్ రెడ్డి కలుగజేసుకొని పొరపాటు జరిగిందని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకుంటానని చెప్పారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పలువురు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తతో ఆదాయం

- సాహస స్వచ్ఛంద సంస్థ పనితీరు భేష్
- రూరల్ మండలంలోని గ్రామాలు స్వచ్ఛతకు నిదర్శనం
- జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలంలోని గ్రామాలు స్వచ్ఛతకు ఆదర్శంగా నిలిచాయని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అభినందించారు. సహస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంవత్సర కాలంగా తడి పొడి చెత్త వేరుచేసి ఇచ్చే పద్ధతి పై కల్పించిన అవగాహన విధానం బేష్ అంటూ కితవిచ్చారు. తడి చెత్త భూమిలో త్వరగా కలిసిపోవడంతో పాటు పంటకు అవసరమైన ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. కానీ పొడి చెత్త భూమిలో కరిగిపోకపోవడంతో పాటు దుష్ప్రభావాలను కలిగిస్తుందన్నారు. అందుకే సహస్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సి జి ఐ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి శైలేంద్ర మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వినియోగించడంపై నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం థర్డ్ జెండర్ కోసం కాలువల అభివృద్ధి కోసం సిజిఐ పరిశ్రమ పనిచేస్తుందన్నారు సాహస స్వచ్ఛంద సంస్థకి నిధులు అందిస్తూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని చెప్పారు. సుడా మాజీ చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వల్ల వర్మి కంపోస్ట్ పద్ధతిన ఎరువులు ఉత్పత్తి చేయడం విక్రయించడం వల్ల రైతులకు నాణ్యమైన ఎరువులు అందుతున్నాయని గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్తుందని చెప్పారు. భవిష్యత్తులో పొడి చెత్త పై ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు అనంతరం పొడి చెత్త వేరుచేసి ముక్కలుగా చేసే మిషన్ ను ఏర్పాటులో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల్ పంచాయతీ అధికారి హరిప్రసాద్ గ్రామం ఎంపీటీసీ బాబు, సహస్ సచ్ఛంద్ర సంస్థ మేనేజర్ శేఖర్, కోఆర్డినేటర్ ఇటిక్యాల చిన్న, సూపర్వైజర్లు, వాలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ధ్యానం జీవితంలో భాగం కావాలి

- కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి
- వై ఎస్ ఆర్ కాలనీలో ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ చంద్రారెడ్డి





జిన్నారం మేజర్ న్యూస్:ప్రతి వ్యక్తి తన జీవితంలో ధ్యానాన్ని భాగంగా చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీలో ఏర్పాటుచేసిన ధ్యాన కేంద్రాన్ని కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధ్యానం చేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు పోయి ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలు, లాభనష్టాలను సమానంగా స్వీకరించగలుగుతారని మరణ భయాన్ని కూడా జయించగలరని తెలిపారు. ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో తప్పకుండా ధ్యానం చేయాలని కోరారు. ధ్యాన కేంద్రంలో ఉచితంగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్న దత్తు,పాండరి మాస్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వాహకులు కౌన్సిలర్ వి.చంద్రారెడ్డిని, కౌన్సిలర్లను, స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య , స్థానిక నాయకులు చక్రపాణి, వెంకటయ్య , లక్ష్మ రెడ్డి, బాల్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, శ్రీను , అశోక్ , నర్సింహులు , దిగంబర్, వెంకటేష్ , జగన్ , రమేష్ , అశోక్ , నిర్వాహకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అర్హులైన మాకు భూములు ఇప్పించండి



బెజ్జంకి ,సూర్యన్యూస్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీలో అర్హులైన దళిత కుటుంబాలతో పాటు అనర్హులకు భూములు పంపిణీ చేశారని.అర్హులతో పాటు భూములు లేని మాకు గ్రామ సభ ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక చేపట్టి భూములు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ.గూడెం గ్రామస్తులు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు 2వ. రోజు నిరాహార దీక్ష కొనసాగించారు.